## భర్తను కోల్పోయిన ఆమెను అతనెందుకు చేరదీశాడు?

విన్నకోట సుశీలాదేవి కథ

# పడగనీడ

పోయాడు''

ఇది అందరూ ఒప్పుకునే సత్యం.

పావని తెల్లగా సన్నగా వుంటుంది.

సహజ సౌందర్యంతో మెరిసిపోయే పావని తెల్లచీరలో — బొట్టులేని ముఖంతో కళావిహీనంగా వుండటం రాజారావుకి చాలా బాధ కలిగించింది.

పావని ఎర్రని చీర కట్టుకుని ముఖానికి ఎర్రబొట్టు పెట్టుకుని — గలలో మల్లెపూలు తురుముకుని కళకళలాడుతుంటేనే చూడాలని రాజారావు ఆశ.

ప్రకాశం చాలా అదృష్టవంతుడు.

ఈ మాట రాజారావు ఎన్నిసార్లు అనుకున్నాడో లెక్కలేదు. ప్రకాశం — రాజారావుకి దూరపు బంధువు. అంతేకాదు రాజారావు అంటే ప్రకాశానికి చాలా గౌరవం. దానికొక కారణం వుంది.

ప్రకాశం డిగ్రీ పాసయి ఉద్యోగ ప్రయత్నం చేస్తున్న రోజుల్లో — అతడొక వుద్యోగానికి అయిదువేలు డిపాజిట్ కట్టాల్సి వచ్చింది. మూడు వేలు దొరికాయి. మరో రెండు వేలు కోసం ఎంతో ప్రయత్నించాడు కానీ దొరకలేదు.

'ఎవరు సహాయం చేస్తారా?' అని ఆలోచిస్తుండగా రాజారావు మనసులో మెదిలాడు. వెంటనే రాజారావు దగ్గరకొచ్చి తన స్థితి చెప్పుకుని అర్థించాడు.

రాజారావు స్వార్థం లేనిదే ఏ పనీ చెయ్యడు. 'ప్రకాశానికి ఈ సహాయం చెయ్యడం వలన తనకేం లాభం?' అని ఆలోచించాడు.



ప్రకాశానికి వచ్చే వుద్యోగం మంచిది. దాని వలన తనకు ఉపయోగం వుంటుంది. రెండోది — ప్రకాశం తన ఈ దాతృత్వాన్ని గూర్చి బంధువుల్లో బాగా ప్రచారం చేస్తాడు

ఇక మూడు — ప్రకాశంలాటి కుర్రాడు తన చేతిలో వుండటం మంచిది.

ఇన్నీ ఆలోచించుకుని ప్రకాశానికి రెండు వేలు ఇచ్చాడు. ప్రకాశం చాలా సంతోషించా

డు.అంతేకాదు — రాజారావు వూహించిన ట్లుగావే కనిపించినవాడికల్లా — రాజారావు తనకు చేసిన సహాయం గురించి చెప్పాడు.

ప్రకాశం ఆ వుద్యోగంలో చేరిన ఏడాదికి ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ఆ విషయం రాజారావుకి వుత్తరం వ్రాశాడు. రాజారావు ప్రెజంటేషన్ పంపాడు.

కులంకాని పిల్లను చేసుకోవడంవల్ల బంధువులందరూ ప్రకాశాన్ని వెలివేశారు.

అది తెలిసి రాజారావు కూడా అతనికి దూరంగా వుంటే మంచిదనుకున్నాడు. ప్రకాశం రాజారావుకు తరచూ వుత్తరాలు రాస్తుండేవాడు. కానీ రాజారావు జవాబు రాసేవాడు కాదు.

ఒకరోజు హఠాత్తుగా ప్రకాశం దగ్గరి నుండి టెలిగ్రాం వచ్చింది అర్జంటుగా రాజారావుని రమ్మని.

అసలు రాజారావు వెళ్ళాలనుకోలేదు. కానీ ప్రకాశం... ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి అని కూడా టెలిగ్రాంలో రాయడంతో కుతూహలం కలిగి వెళ్ళాడు. కానీ ఇల్లు తెలుసుకోవడం చాలా కష్టమైంది.

తీరా ఇల్లు చేరేసరికి... ఇంటికి తాళం పెట్టి వుంది. ఇంటిపక్కవాళ్ళని అడిగాడు.

'హాస్పిటల్లో వున్నారని' చెప్పారు.

రాజారావు ఆశ్చర్యపోయాడు. కుతూహలం ఇంకా పెరిగింది. ఆటోలో సరాసరి హాస్పిటల్‌కు వెళ్ళాడు. ప్రకాశం ఎక్కడున్నాడో తెలుసుకుని... ఆ రూముకెళ్ళాడు.

ప్రకాశం బెడ్ మీద స్పృహ లేకుండా వున్నాడు. అతని మంచం దగ్గర వున్న స్టూలు మీద ఒకమ్మాయి కూర్చుని కళ్ళు తుడుచుకుంటోంది.

బూట్ల చప్పుడు విని తలెత్తి చూసింది.

రాజారావు కన్పించాడు.

అతడెవరో అర్థంకాక — ప్రశ్నార్థకంగా చూడసాగింది.

రాజారావు ఆ అమ్మాయి అందాన్ని చూసి ఆశ్చర్యంతో తలమున్కలవసాగాడు.

"మీరు..." ఆ అమ్మాయి అడుగుతోంది.

"నా పేరు రాజారావు..."

ఆ పేరు వినగానే ఆమెలోని సందేహాలు తొలగిపోయాయి.

"మీరా... రండి... కూర్చోండి. మీ గురించి వారు ఎప్పుడూ చెప్తుంటారు. ఇన్నాళ్లకు మిమ్మల్ని చూడగలిగాను..." అంది.

అప్పటికి స్పృహలోకి వచ్చాడు.

'వారు' అంటోంది. ఈ అమ్మాయి ప్రకాశం భార్యా... ప్రకాశం ఇంత అందమైన అమ్మాయిని చేసుకున్నాడా?

అలా అని తెలిస్తే ఈమెను చూడటానికైనా తరుచూ వచ్చేవాడు.

"మీరు తప్పక వస్తారని చెప్పారు. మిమ్మల్ని చూడగానే ఎంతో ధైర్యం వచ్చిందండీ. వారంరోజుల నుండీ ఎంత నరకం అనుభవిస్తున్నానో..." ఆ అమ్మాయి కళ్ళు నీటితో నిండిపోయాయి.

అప్పటికి — ప్రకాశాన్ని గురించి అడగలేదనే విషయం గుర్తొచ్చింది రాజారావుకు.

"ఏమయింది ప్రకాశానికి?" అవడిగాడు

''కేన్సర్...''

''మైగాడ్...''

''చివరి వరకూ తెలుసుకోలేకపోయాము. వ్యాధి ముదిరిపోయింది...'' ఆ అమ్మాయి నోట్లో కొంగు పెట్టుకుని ఏడుస్తోంది.

''బాధపడకండి...'' ఎలా ఓదార్చాలో రాజారావుకు తోచలేదు.

గంట తర్వాత ప్రకాశం కళ్ళు విప్పాడు.

''పావనీ'' హీనస్వరంతో పిలిచాడు.

పావని చప్పున కళ్ళు తుడుచుకుని అతని దగ్గరకెళ్ళింది.

'దాహం' అన్నట్లు సూచించాడు.

పావని గ్లూకోజు వాటర్ ఇచ్చింది.

''ఏవండీ! రాజారావుగారొచ్చారు'' అంది.

ఆ మాట వినగానే ప్రకాశం కళ్ళల్లోకి వెలుగొచ్చింది.

''ఏరీ?''

రాజారావు లేచి అతని దగ్గరికొచ్చాడు.

''సార్... మీరు వచ్చారా?'' ఆనందంగా రాజారావు చేతిని అందుకుని తన ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు.

రాజారావుకు ఇబ్బందిగా వుంది. అనుకోని ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో తెలీకుండా వుందతనికి.

'ముఖ్యమైన విషయం' అంటే ఏమిటో అనుకుని — పరిగెట్టుకు వచ్చాడు. తీరా వచ్చాక ఈ పరిస్థితి ఎదురైంది.

* * *


ఆ మర్నాడు ఉదయం ప్రకాశం మరణించాడు. మరణించే ముందు రాజారావుని దగ్గరకు పిలిచాడు. ఏదో చెప్పాలనుకున్నాడు.

రాజారావు చెయ్యి తన చేతిలోకి తీసుకున్నాడు.

పావనిని వేలు పెట్టి చూపాడు.

రాజారావుకి విషయం అర్థమైంది. ''ప్రకాశం! నువ్వేం దిగులుపెట్టుకోకు. అంతా నేను చూసుకుంటాగా...'' అన్నాడు.

ఆ మాటతో ప్రకాశం ముఖం వెలిగిపో



యింది. మరో నిముషంలో — అతని కళ్ళ వెలుగు ఆరిపోయింది. శాశ్వతంగా అతని కళ్ళు మూసుకుపోయాయి.

పావని ఆ శవం మీద పడి విలపించసాగిం ద. రాజారావుకి ఆమెని ఎలా ఓదార్చాలో తెలీక వెర్రివాడిలా నిలబడిపోయాడు.

మూడోరోజున పావనితో అన్నాడు.

"ఏవండీ! నేనిక వెడదామనుకుంటున్నా ను. మీరు కూడా నాతో బయలుదేరతారా?"

పావని చప్పున సమాధానం చెప్పలేకపో యింది. ఆలోచించసాగింది.

తను రాజారావుతో వెళ్ళక చేసేదేముంది ? ఇక్కడ తనకెవ్వరూ లేరు! ఒంటరి స్త్రీని ఈ లోకం బ్రతకనీయదు. రాజారా వు గురించి తరుచూ తన భర్త చెప్తుండేవాడు ఆయన చాలా మంచివాడని... మంచి హోదాకల వుద్యోగం చేస్తున్నాడని — బాగా పలుకుబడిగల వాడని...

తను ఆయన వెంట వెడితే — ఏదో ఒక వుద్యోగం సంపాదించుకుని... స్వతంత్రంగా జీవించవచ్చు.

ఇలా ఆలోచించుకుని... "ఆ... మీతో వస్తాను. ఎప్పుడు బయలుదేరుతారు?" అనడిగింది.

ఆ మాటతో రాజారావు ముఖం వికసిం చింది.

అతడిక్కావలసిందీ అదే.

ఆ మర్నాడు — పావని తన దూరపు బంధువు ఇంట్లో వుంచిన కొడుకుని తెచ్చు కుంది.

మూడేళ్ళ బాబుని చూసి రాజారావు ఆశ్చర్యపోయాడు.

"మీకు కొడుకు వున్నాడా?"

"అవునండీ! నేను హాస్పిటల్లో వున్నాము కదా. బాబు ఆరోగ్యం పాడవుతుందని మా దూరపు బంధువులింట్లో వుంచాను"

పావని 'బిడ్డ తల్లి' అనగానే క్షణకాలం మనస్సు చివుక్కుమంది. కానీ వెంటనే సర్దుకున్నాడు.

మర్నాడు ఇంటి అద్దె పూర్తిగా ఇచ్చేసాడు ఇంట్లో అమ్మడానిక్కూడా పెద్ద విలువైన సామాన్లేమీ కనబడలేదు.

"ఈ గిన్నెలూ సామాన్లూ కొంతకాలం మా వాళ్ళింట్లో పెడతానండీ!" అంది.

"సరే..." అన్నాడు రాజారావు.

ఇక్కడి పన్లన్నీ పూర్తి చేసుకుని మూడో రోజున టాక్సీలో బయలుదేరారు. రాజారా వు ఇంటి ముందు టాక్సీ ఆగగానే రాజారావు దిగాడు.

"ఇదే మా ఇల్లు — దిగండి" అన్నాడు. ఎదురుగావున్న రెండంతస్తుల భవనాన్ని చూ సి — కొద్దిగా ఆశ్చర్యపడింది.

గేటు తీసుకుని లోపలకు రాగానే — నౌకర్లు ఎదురొచ్చారు.

"రంగయ్యా! అమ్మగారి సూట్‌కేస్ లోపల పెట్టు" అన్నాడు.

పావని లోపలికొచ్చింది.

"ఈవిడ మా వంటావిడ. ఇతడు మా పనిక్కుర్రాడు రాజు" పరిచయం చేసి, పావనికి గెస్ట్‌రూమ్ కేటాయించాడు.

ఆ గది ఎంతో అందంగా వుంది. గులాబీరంగు పెయింట్ చేసిన గోడలు — మొజాయిక్ ఫ్లోరింగ్. పెద్ద కిటికీలు... సిల్కు తెరలు... అటాచ్డ్ బాత్‌రూమ్.

పావని తలుపేసుకుని... బాబుకు స్నానం చేయించి తనూ తలారా స్నానం చేసింది.

వంటావిడ పెట్టిన భోజనం తిని హాయిగా నిద్రపోయింది. పడుకుని లేచేసరికి నాలుగయింది. రాజు కాఫీ—టిఫిన్ తెచ్చాడు.

అవి తీసుకుంది. ముఖం కడుక్కుని హాల్లోకి వచ్చింది. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ఇంత పెద్ద ఇంట్లో నౌకర్లు తప్ప ఇంకెవ్వరూ కనబడలేదు.

'రాజారావుకు భార్యాపిల్లలు లేరా? ఆయన వివాహం చేసుకోలేదా?' ఎన్నో ప్రశ్నలు ఆమెలో తలెత్తాయి.

కానీ ఎవర్నడగాలో తెలీక వూరుకుంది. హాల్లో నుండి బాబు నెత్తుకుని వరండాలోకి వచ్చింది. తోటమాలి మొక్కలకు నీళ్ళు పెడుతున్నాడు. బాబు ఆమె చేతుల్లో నుండి జారి... వరండా మెట్లు దిగి తోటలోకి వెళ్ళాడు. తోటమాలి — బాబు నెత్తుకుని పావని దగ్గరకు వచ్చాడు.

"బాబు కాళ్ళకు మట్టి అంటుకుందండీ" అంటూ ఆమెకు అందించాడు.

పావని ఒళ్ళో కూర్చోబెట్టుకుని — బాబు కాళ్ళుచేతులు తుడవసాగింది.

"అమ్మా! బాబు చక్కగా వున్నాడు. ఏం పేరండీ?" అనడిగాడు తోటమాలి.

"అనిల్ కుమార్"

"బాగుందండీ!" అని బాబుతో కబుర్లు చెప్పసాగాడు.

పావని ఇక ఆగలేకపోయింది.

"రాజారావుగారు పెళ్ళి చేసుకోలేదా?" అడిగింది.

అతడు తలెత్తి — "మీకు తెలీదా అమ్మా! ఆ అమ్మగారికి పిచ్చండీ... ఆస్పిటల్లో వున్నారు"

పావని మనస్సు చివుక్కుమంది.

'అయ్యో అంత మంచి వ్యక్తికి ఎంత కష్టం వచ్చింది?' అనుకుంది.

"అయ్యగారికి ఒక పాప కూడా వున్నదండీ! అదేదో వూళ్ళో చదువుకుంటున్నదండీ!"


పావనికి రాజారావు మీద జాలి కలిగింది. అందరూ వుండి కూడా ఎవరూ లేని ఒంటరివాడిలా జీవిస్తున్నాడా?

ఇంతలో కారు హారన్ విన్పించింది.

"అయ్యగారు వస్తున్నారండీ"

పావని చటుక్కున లేచి బాబుని తీసుకుని లోపలకు వెళ్ళింది. రాజారావు కారు దిగి సరాసరి పావని గది దగ్గరకు వచ్చాడు.

రాజారావుని చూసి — మంచం మీద



## తెలివి

"నేను మా ఇంటి గోడపై ఎవరూ ఏమీ రాయకుండా ఓ తెలివయిన పనిచేశాను" గొప్పగా చెప్పాడు రామారావ్.

"ఏం చేశావేంటి?" అడిగాడు కృష్ణారావ్.

"ఈ గోడపైన ఏమీ రాయకూడదు" అని పెద్దగా గోడ మొత్తం రాయించేశా" కాలరెగరేశాడు రామారావ్.

—సి. శ్రీనివాసమూర్తి (హిందూపురం)

కూర్చున్న పావని లేవబోయింది.

"కూర్చోండి... ఇక్కడ మీకంతా సౌక ర్యంగా వుందా?" అనడిగాడు.

"ఆ!"

కళావిహీనంగా వున్న పావని ముఖాన్ని చూస్తూ — "ప్రకాశాన్ని గురించి ఆలోచి స్తూ మనస్సు పాడుచేసుకుంటున్నారా?" అన్నాడు.

పావని తలొంచుకుంది. మాట్లాడలేదు.

అది చూసి 'అయ్యో... అనవసరంగా నోరు జారాను... ఇంకేదైనా మాట్లాడితే బాగుండేదేమో...' అనుకుని... "పనుంది... మళ్ళీ వస్తాను..." అని లోపలకు వెళ్ళాడు.

పావని... అరచేతుల్లో ముఖం దాచుకుం ది. రాజారావు వేసిన ప్రశ్న ఆమె మనస్సుని విపరీతంగా కలవరపెట్టింది.

ప్రకాశం చనిపోయి పదిరోజులయింది. అయినా అతడు జ్ఞాపకం రాని క్షణం లేదు. మనస్సుని బలవంతంగానయినా ఆ జ్ఞాపకాల నుండి మళ్ళించుకోవాలని చూస్తోంది. కానీ సాధ్యం కావడంలేదు.

ప్రకాశం చనిపోయే ముందు తన చేత ఒట్టు వేయించుకున్నాడు.

"పావనీ! నేను చనిపోయాక నువ్వు నన్నే తలుచుకుంటూ నాకోసం బెంగపెట్టుకోకూ డదు. నువ్వు నా కోసం ఏడుస్తూ కూర్చుం టే మన బాబు ఏమైపోతాడు. వాడి కోసమన్నా నువ్వు దుఃఖాన్ని దిగమింగాలి... అలా నువ్వు నాకు మాట ఇవ్వాలి" అన్నాడు.

మాట ఇచ్చిందే కానీ... ఆ జ్ఞాపకాల్ని మర్చిపోవడం సాధ్యం కావడంలేదు. ప్రకా శంతో కలిసి జీవించింది కొద్దికాలమే అయి నా... కొన్ని జన్మలకు చాలినంత అనుభవా ల్ని ఇచ్చాడు.

* * *

"ఏమిటి ఆలోచిస్తున్నారు? భోజనం చేద్దాం రండి..." రాజారావు పిలిచాడు.

ఆ మాటతో పావని వులిక్కిపడి చూసింది.

రాజారావు గుమ్మం దగ్గర నిలబడి వున్నాడు. పావని వేపే గుచ్చిగుచ్చి చూస్తు న్నాడు. పావనికి అతని చూపులు చాలా ఇబ్బందిని కలిగించసాగాయి.

"రండి..."

పావని అటు తిరిగి కొంగుతో ముఖం తుడుచుకుని— రాజారావు వెంట డైనింగ్ హాల్లోకి నడిచింది.

ఇద్దరూ కుర్చీల్లో కూర్చున్నారు.

వంటావిడ వడ్డించింది.

"పావనీ! మీరేం మొహమాటపడకండి! ఇది మీ స్వంత ఇల్లులా భావించండి" అన్నాడు రాజారావు.

పావనికి అతని మాటలు — ఏదోలా ధ్వనించాయి. ఏం సమాధానం చెప్పలేదు.

రాజారావు మధ్య మధ్య తలెత్తి పావనివే పు చూడసాగాడు. చెంపకు చెయ్యి చేర్చుకు ని —మరో చేత్తో అన్నం కలుపుకుంటోంది. ఆ వేళ్ళ యొక్క సున్నితత్వాన్ని - ఎర్రని పెదవుల్ని — నునుపైన చెక్కిళ్ళను చూస్తు న్నాడు.

పావని ఇలా ఎప్పుడూ తన కెదురుగా కూర్చుని వుంటే ఎంత బాగుండును...

"అయ్యా! ఏం వడ్డించమంటారు?" వంటామె మాటతో వులిక్కిపడ్డాడు.

"వూహూ... ఏం వద్దు..." అన్నం కలపసాగాడు.

పావని లేచి చెయ్యి కడుక్కుని... తన గదిలోకి వెళ్ళిపోయింది.

మరో రెండ్రోజులు గడిచాయి.

పగలు ఎలాగో గడుస్తున్నా, రాత్రి మంచం మీద పడుకునేసరికి ప్రకాశం గుర్తుకు వస్తున్నాడు.

తనూ ప్రకాశం... రాత్రిళ్ళు... ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకుంటూ — ఒకరి కౌగిళ్ళలో మరొకరు కరిగిపోతూ — గడిపేవారు. గంటలు క్షణాల్లా గడిచిపోయేవి.

భళ్ళున తెల్లవారేది.

వండూరి ఎంకిలా — ఉదయిస్తున్న సూర్యుడిని — వెళ్ళిపోతున్న చంద్రుడినీ తిట్టుకునేవారు.

ఆ రోజులన్నీ — తామరాకు మీది నీటిబిందువుల్లా — జారిపోయాయి. గులాబీ ముళ్ళలాటి కఠిన — కంటకావృతమైన రోజులే మిగిలున్నాయి. కొడుకు కోసమైనా ఈ బాధల్ని భరించక తప్పదు.


వీలైనంత త్వరలో ఈ ఇంట్లో నుండి వెళ్ళిపోవాలి.

రాజారావు ఈ కొద్దిరోజుల్లోనే చాలా మారాడు... మడత నలగని బట్టలు... ఫారిన్ సెంటు... తలకు రంగు... నౌకర్లు కూడా రాజారావుని చూసి చాటుగా నవ్వుకోవడం గమనించింది.

"అమ్మగారూ! ఈ మధ్య అయ్యగారు భోజనానికి ఇంటికి వస్తున్నారు... అంతేకాదండీ రాత్రిళ్ళు కూడా త్వరగా వస్తున్నారు... అయ్యగారిలో ఇంత మార్పు వస్తుందని మేము ఎప్పుడూ అనుకోలేదు. పాపం మా అమ్మగారుంటే ఎంతో సంతోషించేవారో.." నౌకర్లు అనే మాటల్లోని వ్యంగ్యం తనకు అర్థమవుతూనే వుంద.

ఈ ఇబ్బందికర వాతావరణం నుండి త్వరగా వెళ్ళిపోవాలి... పావని గట్టి నిర్ణయం తీసుకుంది.

* * *



## రాక్షస తండ్రి

ఈ మధ్యన న్యూయార్క్‌లో తన స్వంత కొడుకునే చంపిన ఓ రాక్షసుడ్ని అరెస్టు చేశారు. 19 సంవత్సరాల జావవ్ రాడ్కే అనే తండ్రి తన వారంరోజుల వయసున్న పసికందును చంపి పెంపుడు కుక్కకు ఆహారంగా వేసాడట.

వెంటనే పోలీసులు రంగంలోకి దిగి రాడ్కేను అరెస్టు చేశారట.! ఇలాటి నరరూప రాక్షసులకు ఎలాటి శిక్ష విధించినా పాపంలేదు!

—జూపిటర్

"నేను వుద్యోగం చెయ్యదల్చుకున్నాను.. ఏదో ఒక వుద్యోగం ఇప్పించగలరా..." ఒక రాత్రివేళ భోజనం టైములో పావని రాజారావుని అడిగింది.

రాజారావు ఆశ్చర్యపోయాడు.

"నీకు వుద్యోగమా? ఇక్కడేం తక్కువైందని?"

అతని ఏకవచన ప్రయోగానికి మనసులో మండిపోతున్నా అవసరం తనది కాబట్టి తమాయించుకుంది.

"ఇక్కడ అంతా బాగానే వుందండీ. కానీ ఎన్నాళ్ళిలా మీపై ఆధారపడి వుండటం!"

రాజారావుకు వెంటనే సమాధానం స్ఫురించలేదు.

క్షణం ఆగి అన్నాడు.

"నీలాటి అందగత్తెలు వుద్యోగాలు చెయ్యకూడదు. ఎండవేడికి లేతపువ్వులా మాడిపోతారు" అన్నాడు —ఆమె ముఖంలోకి చూస్తూ.

పావని ముఖం తిప్పుకుంది.

తన పొగడ్తకు ఆమె సంతోషపడుతోందో? కోపగించుకుంటోందో తెలీలేదతనికి!

ఇంకొంచెం చొరవ తీసుకున్నాడు.

"పావనీ! నువ్వీ ఇంట్లో — నా కళ్ళ ఎదురుగా ఎప్పుడూ వుండిపోవాలన్నదే నా కోరిక!"

పావని చటుక్కున లేచి అవతలికి వెళ్ళిపోయింది.

రాజారావు బాధపడలేదు.

ఆడవాళ్ళు మొదట్లో అలాగే బెట్టు చేస్తారు. తన ఐశ్వర్యం, అందం... పావనిని తప్పకుండా ఒప్పుకునేలా చేస్తాయనుకున్నాడు.

"ఆడవాళ్ళని ఆకర్షించాలంటే వాళ్ళ అందాన్ని పొగడాలి — లేదా ఏదైనా కానుకలు అర్పించుకోవాలి..." అని ఒక స్నేహితుడు సలహా ఇచ్చాడు.

రాజారావు పావనిని తనవేపు తిప్పుకోడానికి ఈ రెండు సూక్తులూ అనుసరించాడు.

ఒకరోజు "పావనీ! నీ కోసం తెచ్చాను" అంటూ గోల్డ్‌చైన్ వున్న రిస్ట్‌వాచి ఆమెకు బహూకరించాడు.

"మీ అందమైన చేయి బోసిగా వుంటే ఏం బాగాలేదు. ఈ రిస్ట్‌వాచ్ మీరు పెట్టుకుంటే వాచీకే అందం వస్తుంది!" అని పొగిడి — ఆమె వద్దంటున్నా బలవంతంగా ఇచ్చేసి వెళ్ళిపోయాడు.

మరొకరోజు — పావని కొడుక్కి ఒక ఖరీదైన డ్రెస్ పట్టుకొచ్చాడు. ఒకరోజు ఖరీదైన సిల్కుచీర — మరోరోజు అజంతా పెయింటింగ్...

పావని ఈ కానుకల పరంపరను — పొగడ్తల వర్షాన్ని భరించలేకపోతోంది!

ఈ పిచ్చి ముదిరిపోయి అతడు ఏ క్షణాన్నయినా తన మీద అత్యాచారం చేస్తాడేమోనని హడిలిపోతోంది.

రాజారావు వుద్యోగం ఇప్పించడం కల్ల! మరి ఎలా ఇక్కడి నుండి బయటపడటం?

ఆమె నిద్రాహారాలు మానేసి తీవ్రంగా ఆలోచిస్తున్న సమయంలో ఆమెని రక్షించడానికి విష్ణుమూర్తిలా వచ్చాడు గోవర్ధనరావు.

అతడు విశాఖపట్టణంలో ఒక పెద్ద

నే ప్రకాశం ఒకప్పుడు సేల్స్ మేనేజర్‌గా పనిచేశాడు.

రాజారావు ఇంట్లో పావనిని చూసి ఆశ్చర్యపోయాడు. ''మీరిక్కడ వున్నారా? ప్రకాశంగారు పోయారని తెలిశాక మీ కోసం చాలా ఎంక్వయిరీ చేసాను''

''ఎందుకండీ?''

''ప్రకాశం తాలూకు డబ్బు వుంది... మీకివ్వాలని... అంతేకాదు. ప్రకాశం వల్లనే మా కంపెనీ సేల్స్ బాగా పెరిగాయి. అందుకు కృతజ్ఞతగా మీకు వుద్యోగం ఇవ్వాలనుకున్నాం'' అన్నాడాయన.

పావనికి ఎగిరి గంతెయ్యాలన్పించింది.

''నిజంగా వుద్యోగం ఇస్తారా?''

''ఆ! ఇంతకీ మీరేం చదువుకున్నారు?''

''డిగ్రీ పాసయ్యాను. టైపు షార్టుహ్యాండు కూడా వచ్చు!''

''అయితే ఇంకేం తప్పకుండా వుద్యోగం వస్తుంది! ఇంతకి రాజారావు మీకు బంధువులా?''

''అవును!'' అంది పొడిగా.


''మరింక వుద్యోగంతో పనేముంది?'' అన్నాడాయన.

''ప్లీజ్ అవన్నీ అడక్కండి...'' అంది అయిష్టంగా.

గోవర్ధనరావు ఇంకేం మాట్లాడలేదు.

అతడా ఇంట్లో రెండ్రోజులు వున్నాడు. రెండోరోజు అతను వెళ్ళిపోయేముందు పావని తన వుద్యోగం విషయం గుర్తుచేసింది.

''చూడమ్మా పావనీ! రాజారావు — నేను మంచి వ్యాపారమిత్రులం. మేమే పని చేసినా స్వార్థంతోనే చేస్తాం. అతడు నిన్నీ ఇంట్లో వుంచాడంటే ఏదో కారణం వుండి వుంటుంది. నిన్ను నా దగ్గరకు రప్పించి... వుద్యోగం ఇచ్చానంటే — అతనికి తప్పకుండా కోపం వస్తుంది. అయినా నీకు వుద్యోగం ఇస్తాను. ఎందుకంటే ప్రకాశమంటే నాకు ప్రత్యేకమైన అభిమానం'' అని చెప్పి వెళ్ళిపో



యాడు.

పావని గుండెల మీద నుండి కొండంత బరువు దింపినట్లు ఆనందపడింది.

* * *

రాజారావు శ్రీరామచంద్రుడు కాదు.

ఆడగాలి తగిలితే శరీరాన్ని మరిచే రసికుడు. పావనిలాటి సౌందర్యవతి తన ఎదురుగా వుంటే భరించే శక్తి రోజురోజుకీ అతనిలో తగ్గిపోసాగింది.

పావనిని శాశ్వతంగా తన దాన్ని చేసుకో వాలి. లేదా ఒక్కసారి ఆమెని తనివితీరా అనుభవించాలి.

మొదటిది సాధ్యం కాదని ఆమె చర్యల ద్వారా తెలుస్తోంది. ఇక రెండవదన్నా సాధించుకోవాలి.

ఆ మర్నాడే తన ఆలోచనని — ఆచరణలో ఇలా పెట్టాడు. పనివాళ్ళకు డబ్బులిచ్చి సినిమాకు పంపాడు. వాళ్ళు అయ్యగారి దాతృత్వానికి పొంగిపోతూ వెళ్ళిపోయారు!

రాజారావు షాంపుతో తలస్నానం చేసి సిల్కులాల్చీ — పైజామా వేసుకున్నాడు. ఇంటిమేట్ సెంటు బాగా పూసుకుని పావని గది దగ్గరకు వచ్చాడు.

పావని తలుపు దగ్గరగా వేసుకుని మంచం మీద పడుకుని నవల చదువుకుంటోంది.

తలుపు తోసుకుని లోపలకు వచ్చాడు రాజారావు. అతని వాలకం చూసి హడిలిపోయింది పావని!

రాజారావు లోపలికొచ్చి చనువుగా ఆమె మంచం మీద కూర్చున్నాడు. బాబు మరో చిన్న మంచం మీద నిద్రపోతున్నాడు.

"పావనీ! అలా నిలబడ్డావే. రా... కూర్చో"

పావని కంగారుని కప్పిపుచ్చుకుని... నవ్వు తెచ్చుకుంటూ — "ఫర్వాలేదు లెండి. విషయమేమిటో చెప్పండి" అంది.

"విషయం చాలా ముఖ్యమైంది. నీవలా నిలబడితే చెప్పలేను... రా... కూర్చో" చెయ్యిపట్టి మంచం మీద కూర్చోబెట్టాడు.

పావని చిగురుటాకులా వణికిపోయింది.

చెడు తలంపుతో చెంతకు చేరిన ఈ దుష్టుడి నుండి తప్పించుకోవడమెలా?

"పావనీ! నీ అందాన్ని ఇలా వృధాపర్చడం నాకేం నచ్చలేదు. నువ్వు 'వూ' అంటే మనిద్దరం ఒకటవుదాం" అంటూ భుజం మీద చెయ్యి వేశాడు.

ఇక అతని చేతుల్లో నుండి తప్పించుకోవడం అసాధ్యమనుకుంది.

ఎదురుతిరిగితే మరింత రెచ్చిపోవచ్చు. ఉపాయంతోనే తప్పించుకోవాలనుకుంది.

లేని నవ్వు తెచ్చుకుని —"నాకూ పెళ్ళి చేసుకోవాలనే వుంది. కానీ... మీ భార్య వుంది కదా!" అంది.

మొదటి వాక్యానికి ఎంత సంతోషించాడో రెండో వాక్యానికి అంత కోపగించుకున్నాడు.

"నా భార్యా! అది పిచ్చిది! దాన్నెప్పుడో తన్ని తగలేశాగా! ఇక మనకేం అడ్డంకూ లేదు... రా..." అంటూ ఆమె భుజాల చుట్టూ చేతులు వేశాడు.

ఇంతలో హాల్లో నుండి ఫోను మ్రోగింది

రాజారావు విసుక్కున్నాడు. అయినా లేచి వెళ్ళలేదు. కానీ ఎదుటివారి సహనాన్ని పరీక్షిస్తున్నదానిలా ఫోను మ్రోగుతూనే వుంది. చివరకు రాజారావు విసుక్కుంటూ లేచి వెళ్ళి దాన్నందుకున్నాడు. అవతలి వ్యక్తి మాటలు వింటూనే కంగారుపడిపోయాడు. రిసీవర్ పెట్టేసి — తన రూమ్‌లోకి పరుగెట్టాడు! పది నిముషాల్లో సూట్ వేసుకుని — చేతిలో సూట్‌కేస్‌తో దిగాడు.

"పావనీ! నేను అర్జంటుగా బొంబాయి వెడుతున్నా! రెండ్రోజుల్లో వస్తాను" అని వెళ్ళిపోయాడు!

ఆ క్షణంలో పావని పొందిన ఆనందం వర్ణనాతీతం!

* * *

రెండ్రోజుల తర్వాత... రాత్రి పదకొండు గంటల వేళ — బోంబే నుండి వచ్చాడు రాజారావు. ఆ రెండ్రోజులూ పావనిని తలుచుకుంటూనే వుండటంతో శరీరం బాగా వేడెక్కిపోయింది. టాక్సీ దిగడంతోనే తన గదిలోకెళ్ళి తయారై — ఆ అర్ధరాత్రివేళ పావని గదిలోకెళ్ళాడు. పావని అటువేపు తిరిగి పడుకుని వుంది.

రాజారావు బెడ్‌లైటు తీసేసి — ఆమె చెంతకు చేరాడు. ఏ మాత్రం ఎదురు చెప్పకుండా అతనికి లొంగిపోయింది. త్రాగిన మైకంలో ఆ విషయం పట్టించుకోలేదు రాజారావు.

తెల్లారి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ లేచిన రాజారావుకు ఎదురుగా కాఫీ కప్పుతో భార్య నీలిమ కనబడింది.

పావనిని తలుచుకుంటూ ఆనందిస్తున్న రాజారావు తెల్లబోయాడు.

"నువ్వా! నువ్వెలా వచ్చావ్?"

"ఎలా ఏమిటి? కారులో వచ్చాను" నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చింది!

"అయితే... రాత్రి... నువ్వు... పావని.. ." కంగారుగా తడబడిపోతున్నాడు!

నీలిమ బిగ్గరగా నవ్వింది.

"పావని ఎప్పుడో వెళ్ళిపోయింది! చాలా రోజుల తర్వాత రాత్రి మనిద్దరం భార్యాభర్తలమైనాం!" అంటూ విలాసంగా చూసింది.

రాజారావు కోపంతో వణికిపోయాడు!

"రాక్షసీ... నిన్నూ..." అంటూ ఆమె మీదికి రాబోయాడు.

నీలిమ అతని చేతిని పట్టి కుర్చీలో కూర్చోబెట్టింది.



## బాధ

"ఆవిడ అలా నిలబడివుంటే... లేడీస్ సీట్లో కూర్చోవడానికి బాధగా లేదూ నీకు!" అడిగాడు చెకింగ్ ఇన్స్పెక్టర్ వేదాంత్‌ను.


"అందుకే అలా చూడలేకే కళ్ళు మూసుకుని కూర్చున్నాను!" చెప్పాడు వేదాంత్ తెలివిగా.

జోకర్ (హైదరాబాద్)

"తగ్గండి సార్! నేను పిచ్చిదాన్నని వూరంతా ప్రచారం చేస్తున్నారటగా! నేను తిరుగుబోతునని, మీరు శ్రీరామచంద్రుడి వనీ వర్ణించుకుంటూ — నా మీద నిందలేపి పుట్టింటికి పంపారు. కానీ మీ చరిత్ర అంతా మీరే రాత్రి చెప్పుకున్నారు. మీ కెంతమంది ఆడవాళ్ళతో సంబంధం వుందో? వ్యాపారాల్లో ఎన్ని మోసాలు చేశారో... రాత్రి మీ నోటితో మీరే చెప్పిందంతా ఈ టేపులో రికార్డు చేశాను. అంటే ఇక మీ జుత్తు నా చేతిలో వుందన్నమాట. జాగ్రత్తగా వుండండి. నేను బయటికి వెడుతున్నా! ఇంట్లోనే బుద్ధిగా కూర్చోండి" అంటూ బయటికి వడిచింది!

తనకింత మంచిప్లాన్ చెప్పిన పావనికి మనసులోనే కృతజ్ఞతలు తెలియజేస్తూ... వెళ్ళి కారులో కూర్చుంది!

తన ప్లాను తలక్రిందులైనందుకు రాజారావు తల పట్టుకుని కూర్చుండిపోయాడు!



డిజైన్: కె.మునిరెడ్డి
(గ్రివ్ప్పేట)